విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 20 జూన్ 2025 8 పేజీలు

బాలినేని ఆశయాలు కొనసాగిస్తాం

జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-పెదనందిపాడు : భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు అనేక భూ పోరాటాలు చేసిన బాలినేని సుబ్బారావు భూమిలేని పేదలకు భూపంపిణీ చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. బాలినేని సుబ్బారావు, బొగ్గవరపు బాపనయ్య ఆశయాలు కొనసాగిస్తామని జంగాల అజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఉప్పలపాడు సీపీఐ కార్యాల యంలో జరిగిన బాలినేని సుబ్బారావు 53వ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. తొలుత గ్రామ పురవీధులలో అమరవీరులకు జోహార్ అర్పిస్తూ ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో అజయ్‌కు మార్ మాట్లాడుతూ పేదల తరుపున భూమి కోసం, భుక్తి కోసం ఆయన చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఉప్పలపాడు గ్రామానికి 17 సంవత్సరాలపాటు సర్పంచ్‌గా తన సేవలు అందించి గ్రామాభివృద్ధికి తనవంతు పాడుపడ్డారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆయన అడుగుజాడల్లో నడిచి పేదల పక్షాన పోరాటాలు చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజక వర్గ కార్యదర్శి రామినేని ఆదేశ్వరరావు

మిగతా 2 లో ...

రీ సర్వేతో రైతులకు మేలు

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-చల్లపల్లి : భూముల రీ సర్వేతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్

మోపిదేవి మండలంలోని వెంకటాపురం సచివాలయాన్ని, అంగన్‌వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను సందర్శించారు. తొలుత జిల్లా కలెక్టర్ వెంకటాపురం గ్రామ సచివాలయం లో రైతులతో రీ సర్వే గురించి ముఖాముఖి మాట్లాడారు. అన్నవరంలో జరుగుతున్న రీ సర్వే వివరాలను కలెక్టర్ సర్వేయర్లు హేమా, సుధీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు అబ్బూరి నాంచారయ్య, రావి వసంతరావు, రావి వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ భూముల రీ సర్వే వలన రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఇదివరకు తాము భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగేవారమని, ఇప్పుడు అధికారులు సర్వేయర్లు తమ పొలం దగ్గరికి వచ్చి సర్వే చేసి సరిహద్దులు చూపి సమస్య ఎలాంటి సమస్య లేకుండా చేయడం సంతోషంగా ఉందన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని అంటూ మొదట్లో కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉంటాయని, రీ సర్వే పూర్తి అయితే రాబోయే రోజుల్లో భూ వివాదాలు సమస్యలు ఏమి ఉండవన్నారు. ఇదివరకు భూ రికార్డులు పకడ్బం దీగా ఉండేవి కాదని, భూమిపైన వాస్తవంగా ఉన్న కొలతల ప్రకారం రికార్డులలో ఉండడం లేదన్నారు. ఇటువంటి భూ సమస్యలను పరిష్కరించుట కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే

మిగతా 2 లో ...

'తల్లికి వందనం' మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయండి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం ఆప్కాస్‌లో ఉన్న మున్సిపల్ కార్మికులందరికీ వర్తింపజేయా లని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక వసంతరాయపురం మలేరియా డివిజన్ కార్యాలయం వద్ద కార్మికులను ఉద్దేశించి ఆయన ఎన్నికల హామీలలో ఆరు గ్యారెంటీలో ఒకటైన తల్లికి వందనం కుటుంబంలోని చదువు కుంటున్న పిల్లలందరికీ ఇచ్చామన్నారని, కానీ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల పిల్లలకు ఇవ్వక పోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను

మిగతా 2 లో ...

సుపరిపాలన స్వర్ణాంధ్రకు

భారీ ఏర్పాట్లు

-వెలగపూడిలో 23న సీఎం చంద్రబాబు హాజరు
-అధికారులను అలర్ట్ చేసిన కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-తుళ్లూరు : వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం వెనుకభాగంలో జూన్ 23న నిర్వహించనున్న సుపరిపాలన స్వర్ణాంధ్ర (పీ-4) కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు జోరుగా

మిగతా 2 లో ...

ఆపరేషన్ బుడమేరు చేపట్టాలి

సింగ్‌నగర్ రెండో ఫ్లై ఓవర్ నిర్మించాలి : సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): వరద బీభత్సంతో విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌ను అతలాకుతులం చేసిన బుడమేరు పనులు పై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆపరేషన్ బుడమేరు వెంటనే చేపట్టాలని సీపీఐ నగర కార్యదర్శి జీ. కోటేశ్వ రరావు అన్నారు. సీపీఐ విజయ వాడ 58వ డివిజన్లో రెండోవ మహాసభ అమరజీవి కూర్మాపు రాము ప్రాంగణంలో బ్రహ్మజీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జి.కోటేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2 లో ...

అవగాహనతోనే సికిల్ సెల్ నిర్మూలన

వ్యాధికి అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట కార్యాచరణ : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించవచ్చని.. జూన్ 19 నుంచి పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కొండపల్లి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్-వ్యాధి సమగ్ర సమాచారానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, మ్యాన్యువల్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2047కు ముందే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్‌లో భాగంగా వ్యాధికి సంబంధించి వివిధ వర్గాల్లో

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

బాలినేని ఆశయాలు కొనసాగిస్తా

అధ్యక్షత వహిం చగా, ఉప్పలపాడు గ్రామ కార్యదర్శి బ్రహ్మయ్య, గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, చిలకలూరిపేట ఏరియా కార్యదర్శి బాబూరావు, చిలకలూరిపేట మహిళా సమైక్య అధ్యక్షురాలు నిర్మల, కామ్రేడ్ సుబ్బాయమ్మ, చిలకలూరిపేట పట్టణ సీపీఐ కార్యదర్శి రామారావు, ప్రత్తిపాడు నియోజకవర్గ సహకార్యదర్శి అంజిబాబు, సుబ్బారావు, కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రీ సర్వేతో రైతులకు మేలు

కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వాస్తవంగా భూమి ఉన్నది ఉన్నట్లుగా రికార్డులలోకి నమోదు చేయడం జరుగుతుందన్నారు. దీంతో కొంత హెచ్చుతగ్గులు అవుతాయన్నారు. ప్రభుత్వమే చట్టపరంగా 5 శాతం తేడా ఉండే అవకాశం ఉందని స్పష్టం చేసిందన్నారు. ఈ సందర్భంగా రైతు రావి వసంతరావు మాట్లాడుతూ మంగళవాని సింక్ డ్రైన్, కాలువ 11/1 లో పూడికలు పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉందని ఆ పూడికలను తొలగించే ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత జలవనరుల శాఖ ఇంజనీర్లకు ఫోన్ చేసి ప్రకాశం బ్యారేజీ నుండి నీటిని విడుదల చేసినందున వెంటనే పూడికలు తొలగించాలని ఆదేశించారు. తదుపరి రైతులు గ్రామ సచివాలయం భవనం పక్కనే అసంపూర్తిగా నిలిచిపోయిన పంచాయితీ భవనం చూపించి ఆ భవనం పూర్తయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత పంచాయితీ అధికారులకు ఆ భవనం పూర్తిచేయాలని సూచనలు జారీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సమీపంలోని అంగన్వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో భోజనం చేస్తున్న 8 మంది చిన్నారులను ఎంతో ఆప్యాయంగా పలకరించి అన్నము, సాంబారు ఎలా ఉన్నాయని వారిని అడిగి తెలుసుకున్నారు. బాగున్నాయని వారు చెప్పడంతో జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి జిల్లా కలెక్టర్ పిల్లల చదువు గురించి, సరఫరా అవుతున్న బియ్యము, కోడిగుడ్లు తదితర నిత్యావసర వస్తువుల గురించి అంగన్వాడీ కార్యకర్త కళ్యాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని వారు ఆరోగ్యంగా ఉండేలా ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు శ్రీవిద్య, ఎంపీడీవో స్వర్ణ భారతి, వీఆర్వో వరప్రసాద్, ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్ రాణి, సిడిపిఒ తులసి కుమారి ఆయా విజయలక్ష్మి పాల్గొన్నారు.

'తల్లికి వందనం' మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయండి

తల్లికి వందనం పథకానికి అర్హులుగా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సమ్మె కాలంలో మున్సిపల్ కార్మికులందరిని ప్రభుత్వ పథకాలకు అర్హులను చేస్తామన్న అధికారులు నేడు ఆ హామీని విస్మరించారన్నారు. పారిశుధ్య కార్మికులను గొప్పగా చూసుకుంటామని చెబుతున్న ప్రభుత్వాలు దానిని కేవలం ప్రకటనలకే పరిమితం చేసి వారిని చిన్నచూపు చూడటం సరికాదన్నారు. వెంటనే ప్రభుత్వ పథకాలకు మున్సిపల్ కార్మికులను లబ్ధిదారులుగా చేసి వారిని ఆదుకోవాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపుదల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీను నిలబెట్టుకొని వేతనాలు పెంపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు రావలసిన డబ్బులు, చెప్పులు, బట్టలు, కుట్టుకూలి, నూనెలు, టవల్స్ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కార్మికులకు అవసరమైన పరికరాలు సరఫరా చేయాలని అన్నారు. డివిజన్లలో డంపర్ బాక్సులు పెంచి కార్మికులకు పనిభారం తగ్గించాలని, ట్రక్టర్లకు ఇద్దరు వర్కర్ల బదులు ఐదుగురు వర్కర్లను వినియోగించాలని, జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో బదిలీ కార్మికులను ఆప్కాస్‌లోకి చేర్చాలని, చనిపోయిన కార్మికుల పిల్లలను విధులలోకి తీసుకొని కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొండలు, కిరణ్, ప్రసాద్, దిలీప్, యోహాను, బాలరాజు, సంపత్, శేఖర్, శంకర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన స్వర్ణాంధ్రకు భారీ ఏర్పాట్లు

సాగుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కలెక్టర్ మాదిరెడ్డి నాగలక్ష్మి, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, అడిషనల్ కమిషనర్ నవీన్, జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ, గుంటూరు ఎస్పీ సతీష్ అధికారులు సంఘటితంగా ఏర్పాట్లను పరిశీలించారు. సచివాలయం వెనుక ప్రాంగణాన్ని పరిశీలిస్తూ విభాగాల వారీగా చేసే ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ 'ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పీ-4 కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి. వీఐపీ దర్శన, భద్రతా వ్యవస్థ, వాహనాల పార్కింగ్, హాల్ ఏర్పాట్లు, తాగునీరు, టాయిలెట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర విభాగాల్లో ఏ చిన్న లోపం లేకుండా చూసుకోవాలి' అని ఆమె స్పష్టం చేశారు. కమిషనర్ కన్నబాబు, ఎస్పీ సతీష్ కూడా తమ శాఖల తరఫున చేపట్టాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తమై సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఆపరేషన్ బుడమేరు చేపట్టాలి

విజయవాడకు వచ్చిన వరద వలన అజిత్ సింగ్ నగర్ ప్రాంతావాసులు కనీవినీ ఎరుగని రీతిలో ఇబ్బందులు పడ్డారని అన్నారు. సింగ్ నగర్ తో పాటు ప్రకాష్ నగర్, కండ్రిక, పాయకాపురం, ప్రశాంతి నగర్, ఆంధ్రప్రభ కాలనీ, ఉడా కాలనీ, తదితర ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయన్నారు. ముంపుకు కారణమైన అంశాలను పరిశీలించి ఆపరేషన్ బుడమేరు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇప్పటి వరకు బుడమేరు డైవర్షన్ కాల్వ మరమ్మత్తులు అరకొరగా చేపట్టి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు. వర్షా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వెంటనే ఆపరేషన్ బుడమేరు చేపట్టాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శులకు సభ్యులు కె.వి. భాస్కరరావు మాట్లాడుతూ అజిత్ సింగనగర్ లో రెండో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఉన్న ఫ్లై ఓవర్ పై వాహనదారులు నరకం చూస్తున్నారని, అధిక రద్దీ కారణంగా, సమయానికి పనులు, ఉద్యోగాలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారని అన్నారు. సింగ్ నగర్ ప్రాంతంలో జనాభా పెరగడంతో పాటు వాహనాల సంఖ్య భారీగా పెరగటంతో ఫ్లై ఓవర్ పై వాహనదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని చెప్పారు. అత్యవసరం పనులపై నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న మరో మార్గం లేక అజిత్ సింగ్ నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాగే నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ఫ్లై ఓవర్ కి అనుబంధంగా డబుల్ ఫ్లై ఓవర్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అనంతరం మహాసభలో డివిజన్ కార్యదర్శిగా ఏం.గురునాధం, సహాయ కార్యదర్శిగా ఎస్కె.రహీం, కోశాధికారిగా టీ.బ్రహ్మాజీ , కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, బుట్టి రాయప్ప, నగర ప్రజానాట్య మండలి నాయకులు ఎస్. కే.నజీర్, సూరిబాబు విప్లవ గేయాలు ఆలపించారు. అనంతరం నాయకులను సన్మానించారు.

సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ నిర్మూలన

పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరముందని అన్నారు. సాధారణంగా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటే సికిల్ సెల్ వ్యాధిలో ఈ కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుందని.. ఇది అంటు వ్యాధి కాదని వివరించారు. రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చన్నారు. సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి ఉన్న వ్యక్తి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సకాలంలో గుర్తించి సరైన వైద్య సదుపాయాలు అందించడం ద్వారా రోగి జీవన నాణ్యతను పెంచొచ్చని పేర్కొన్నారు. రాబోవు తరాలకు వ్యాధి వ్యాపించకుండా నిరోధించాలంటే సరైన అవగాహన ముఖ్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్‌పర్సన్ సీహెచ్ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీటీడబ్ల్యూవో విజయశాంతి, ప్రోగ్రాం అధికారి డా. మాధవి, వైద్యాధికారులు డా. పద్మావతి, డా. విజయకుమార్, నోడల్ అధికారి డా. నవీనా, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా : ఎమ్మెల్యే వెనిగండ్ల



విశాలాంధ్ర - గుడివాడ : దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కార్యకర్తల సంక్షేమనిధి టిడిపికి మాత్రమే ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదికలోని టిడిపి కార్యాలయంలో ఇటీవల ప్రమాదంలో మరణించిన నంది వాడ మండలం అరిపిరాల గ్రామానికి చెందిన కొనసం నరసింహారావు కుటుంబ సభ్యుల ఖాతాలో టిడిపి సంక్షేమ నిధి నుండి ఐదు లక్షల ఇన్సూరెన్స్ నగదు జమ అవడంతో చెక్కును ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యులతో సమాన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కార్యకర్తలకు ఏం కష్టం వచ్చినా కుటుంబ పెద్దల్లా ఆదుకుంటారన్నారు. వ్యక్తిగత శ్రద్ధతో పాటు వ్యవస్థాగతంగా కార్యకర్తలకు భరోసా ఉండాలనే బీమా సదుపాయం కూడా ఏర్పాటు చేశారన్నారు. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక ఇలాంటి పలు విప్లవాత్మక నిర్ణయాల్ని తీసుకున్నారన్నారు. కోటి మంది కార్యకర్తలకు ఒకేసారి బీమా కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం అన్నారు. మృతి చెందిన నరసింహారావు భార్య ప్రభావతి మాట్లాడుతూ ప్రమాదం తర్వాత వ్యవసాయ పనులు చేసుకునే తమ పరిస్థితి తెలుసుకొని మా కుటుంబానికి అండగా నిలిచిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే రాముకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు కుటుంబ సభ్యుడు అఖిల్ శేష్‌కుమార్, పార్టీ నాయకులు చింత కమలయ్య, అందుగుల యేసుపాదం, మద్దాల రాజేష్, రామకూరి, సాల్మన్‌రాజు, గుల్లపల్లి నాగబాబు పాల్గొన్నారు.

చదువులకు 'పాపులర్' రూ.58 లక్షలు సాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పాపులర్ షూ మార్ట్ ఉద్యోగుల పిల్లల చదువులకు 'పాపులర్' రూ.58లక్షలు ఆర్థిక సాయం చేసింది. పాపులర్ షూ మార్ట్ మేనేజింగ్ పాట్నర్ చుక్కపల్లి అరుణ్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు.

పాపులర్ షూ మార్ట్‌లో పనిచేస్తున్న 295 ఉద్యోగుల పిల్లలు స్కూల్, కాలేజ్ ఫీజులు చెల్లించేందుకు 506 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఎంపిక చేసి మొత్తం రూ.58లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. గత 15 సంవత్సరాలుగా చేస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా ఉద్యోగుల పిల్లలకు మంచి విద్య అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని చుక్కపల్లి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఇక ముందు కూడా కొనసాగిస్తూ ఉద్యోగుల పిల్లల చదువులలో మరింత ముందుకు వెళ్ళటానికి మేనేజ్‌మెంట్ ప్రోత్సాహం ఉంటుందని తెలియజేశారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర-గన్నవరం : కేసరపల్లిలో గురువారం "పొలం పిలుస్తోంది" కార్య క్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవ సాయ అధికారి కె.శివప్రసాద్ వివిధ వ్యవ సాయ శాఖ పథకాలను గురించి వివరిం చారు. అన్న దాత సుఖీభవ పథకానికి సంబంధించిన మిగి లిన రైతులు వెంటనే ఈకేవైసీ చేయించుకోవా లన్నారు. తరువాత వరి నారుమడులను సందర్శించి రైతులకు నారుమూడుల్లో కలుపు యాజమాన్యం, సూక్ష్మ పోషకాల యాజమా న్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సుజాత, మీనా పాల్గొన్నారు.

నేడు రెవెన్యూ డే ర్యాలీ : డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ: ఈనెల 20వ తేదీ శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దీనిలో భాగంగా ఉదయం 10 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని డీఆర్వో ఎం లక్ష్మీ నరసింహం గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. 10:30 గంటలకు కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం, చాయా చిత్ర ప్రదర్శన, విశేష ప్రతిభ కనపరిచిన అధికారులకు సత్కారం వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమీషనర్ (సీసీఎల్ఏ) జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మీ, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొంటారనితెలిపారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామ కాపురస్తుడు ఆళ్ళ సీతారామయ్య కుమారుడు ఆళ్ళ సుబ్బారావుకు కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 265/3లో 2.13 సెంట్లు ఆర్ఎస్ నెంబర్ 264లో 0.87 సెంట్లు మొత్తం వెరసి 3.00 ఎకరాలు శేరి పల్లపు భూమి దస్తావేజు నెంబర్ 2152 /1999గా ఎస్ ఆర్ ఓ గన్నవరంలో ది.06-07-1999గా రిజిస్ట్రేషన్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ నిమిత్తము ది.10-06-2025 మా ఇంటినుండి పెద్ద ఆవుటపల్లి సెంటర్లో గల జిరాక్స్‌కు బైక్‌పై వెళు తుండగా సెంటర్లో దస్తావేజులు జారిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్‌కు 7093021064 ఫోన్ చేసి సంప్రదించగలరు.

సిహెచ్ అంజయ్య, అడ్వకేట్
గన్నవరం

గంజాయి విక్రేతల ముఠా అరెస్టు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట స్థావరంగా పెద్దఎత్తున గంజాయి విక్రయిస్తున్న ముఠాను విస్సన్నపేట పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, విస్సన్నపేటకు చెందిన దేశిరెడ్డి భువనేశ్వరి, విజయవాడకు చెందిన రాకేష్, కంకిపాడుకు చెందిన పచ్చిగళ్ల నాని, గుండ్రపు సతీష్‌లు ఒక బృందంగా మారి గత మూడు రోజులుగా విస్సన్నపేటలో మకాం వేసి, గంజాయి విక్రయాలు చేస్తున్నారు. వీరంతా స్థానిక రెడ్డిగూడెం రోడ్డులో ఉన్నట్లు గుర్తించిన తిరువూరు సిఐ గిరిబాబు, ఎస్ఐ జి.రామకృష్ణ తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి తమ సిబ్బందితో కలసి పట్టుకున్నారు. నిందితుల నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, తిరువూరు కోర్టుకు తరలించినట్లు వివరించారు.

రైతులకు 90% సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతులపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందని రైతులకు కౌలు రైతులకు ఎరువులు పురుగుమందులు అన్ని రకాల విత్తనాలను 90% సబ్సిడీపై అందించి ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏ కొండూరు తాసిల్దార్ శ్రీమతి లక్ష్మి కి రైతుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా రైతులకు జీలుగు విత్తనాలు, పెసర, పిల్లిపెసర, వరి వంగడాలు, ప్రత్తి విత్తనాలు వ్యవసాయ శాఖ నేటికీ అందించలేదని ఏదో అరకొర విత్తనాలు అందించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వీడాలని రైతులకు అది చేశాం ఇది చేశామని, మాటల తప్ప శాతల్లో శూన్యమని ప్రభుత్వం ఇప్పటికైనా రైతులను ఆదుకొని వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రైతులకు వ్యవసాయ పరికరాలు. పవర్ స్ప్రేయర్. తైవాన్ పంపులు. టార్పలిన్ పట్టాలు. అన్ని రకాల ఎరువులు ప్రభుత్వమే సబ్సిడీపై అందించే వారిని నేడు ఆ పరిస్థితి లేదని సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఎరువులు పురుగుమందులు విత్తనాలు రైతులకు అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. రైతు సంఘం సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ మాట్లాడుతూ రైతులు ఇప్పటికే బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేస్తున్నారని అదే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై రైతులకు అందించి ఉంటే అధిక ధరల కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదని పెరిగిన ధరలతో రైతులు సతమతమవుతున్నారని బ్లాక్ మార్కెట్ నియంత్రించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు, పంబి మోహన్‌రావు, పర్సా పుల్లయ్య అక్కసాని రాఘవులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల మండలం, కృష్ణా నది పరివాహక ప్రాంతాలైన శ్రీకాకుళం గ్రామము, పాపవినాశనం గ్రామంలో ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థాయిలో గ్రామస్థాయి అధికారులతో గ్రామ పెద్దలకు, గ్రామస్తులను మరియు ఆశ్రమ నిర్వాహకులతో గ్రామసభను నిర్వహించినట్లు తహసిల్దార్ బి విజయప్రసాద్ పేర్కొన్నారు. వరదలపై జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఆర్ఐ శ్రీనివాస్, వీఆర్వో గోపి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థాయి : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: విద్యతోనే ఉన్నత స్థాయి లభిస్తుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం ఇంటర్ ఫస్టియర్ పరీక్షా ఫలితాల్లో జిల్లా ఫస్ట్ సాధించిన అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ నాయకుడు గరికిపాటి రామ్ వశిష్ఠ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది. బైపీసీ మొదటి సంవత్సరంలో కారంకి గంగాభవాని 423/440 మార్కులు, సీఈసీ మొదటి సంవత్సరంలో కాకర్ల వికాస్ 480/500 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారిద్దరినీ ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు.

ఉయ్యూరులో జిల్లా స్థాయి యోగా డే

విశాలాంధ్ర-ఉయ్యూరు : స్థానిక విశ్వశాంతి విద్యాసంస్థల ఆవరణలో శనివారం జిల్లాస్థాయి 11వ యోగ దినోత్సవం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.ఎస్.వీ శేషగిరిరావు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వశాంతిలో జరుగు యోగ డే కార్యక్రమంలో ఆరువేల మంది యోగ సాధకులు పాల్గొంటారని, జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి రామకోటేశ్వరావు, ప్రధాన ఉపాధ్యాయులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జీవితంలో యోగా ఉండాలి

విజయవంతంగా 30వ రోజు యోగాంధ్ర: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: మన జీవిత పుస్తకంలోని ప్రతి పేజీలో యోగా ఉండాలని.. ప్రతి ఒక్కరూ కామన్ యోగా ప్రోటోకాల్ యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని వార్డు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఎన్‌సీసీ జిల్లా సమన్వయకర్త డా. కె.రమేష్, ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధికి ఉద్యోగ సంఘాలు కృషి : మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు గురువారం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలు సమాజ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పౌరుల సమస్యల పరిష్కారంలో ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఎక్సైజ్ శాఖ అభివృద్ధితో పాటుగా ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పారదర్శకమైన పనితీరుతో ఉద్యోగ సంఘానికి ప్రత్యేక గుర్తింపు సాధించేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ ఎస్. కుమారేశ్వరన్, ప్రధాన కార్యదర్శి బొడపాటి నరసింహులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రాజశేఖర్ గౌడ్, కోశాధికారి శ్రీలత, ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య, సంయుక్త కార్యదర్శులు అజయ్ సింగ్, శ్రీధర్ రాయ్, జల్లి రమేష్, కార్యవర్గ సభ్యులు అరుణ కుమారి, చంద్రశేఖర్ రెడ్డి, రేణుక, బి. సుబ్బారావు పాల్గొన్నారు.

రోడ్ల పనులు ప్రారంభం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణ పరిధిలోని ఎన్. హెచ్ రోడ్ల అభివృద్ధి పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదికలోని టిడిపి కార్యాలయంలో నేషనల్ హైవే అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే రాము అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ రివ్యూ సమావేశంలో ఎన్. హెచ్ డిఇ సత్యనారాయణ, ఏఇ శరత్, మున్సిపల్ ఇంజనీర్ ఎవిఎన్ ప్రసాద్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, మున్సిపల్ ఏఇలు శ్రావణ్‌కుమార్, రాజేష్, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు దివాకర్, నిరంజన్, వల్లభనేని కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రవణ పేయం పద్మ ఏక గళ గానం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, జిఆర్‌కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళా వేదికపై పద్మ ఏకగళ గానంతో జరిగిన సినీ సంగీత విభావరి ఆద్యంతం శ్రోతలను సమ్మోహన పరుస్తూ సాగింది. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షణలో పద్మ మెలోడీస్ అధినేత్రి పొత్తూరి పద్మ గాయనిగా 100 పాటలను తనదైన ఏక గళంతో 20మంది గాయకులు కారుమంచి రాజు, దండు చంద్రశేఖర్, మద్దెల శ్యాంప్రసాద్, డేవిడ్ రాజు, రాయరాజు, జైపాల్, శ్రీను, బ్రహ్మం, నున్న శ్రీనివాసరావు, మారుతి, లక్ష్మణ్‌రావులు పలు చిత్రాలలోనే పాటలను శ్రవణామృతంగా పాడి వినిపించారు. అతిథులుగా గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్ బివి వీరభద్రరావు, ఓఎస్డీ ప్రభాకర్ తదితరులు పాల్గొని గాయని పద్మ, గాయకులను అభినందిస్తూ ప్రసంగించారు.

ఆక్రమణలు తొలగించాలి : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ : కాల్వలు, చెరువుల వెంబడి ఆక్రమణలను గుర్తించి, తొలగించేందుకు కార్యాచరణ రూపొందించాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. గురువారం జాయింట్ కలెక్టర్, జిల్లా వాచ్‌డాగ్ కమిటీ కన్వీనర్ ఎస్.ఇలక్కియ కమిటీ సభ్యులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జీవోఎంఎస్ నెం.386 ద్వారా నీటి వనరులు, చెరువుల బెడ్‌లను ఆక్రమణల నుంచి రక్షించేందుకు జిల్లాస్థాయి వాచ్‌డాగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీ ప్రతి నీటి వనరు, చెరువు బెడ్‌ల పరిస్థితిని సమీక్షించి, ప్రభుత్వానికి త్రైమాసిక నివేదిక సమర్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని కాల్వలు, చెరువులు వెంబడి ఆక్రమణల ద్వారా ఏర్పాటుచేసుకున్న శాశ్వత/తాత్కాలిక నిర్మాణాలను గుర్తించి, జాబితా రూపొందించాలని ఆదేశించారు. ప్రతినెలా నిర్ణీత సమయంలో కమిటీ సమావేశమై ఆక్రమణలను గుర్తించడంతో పాటు తొలగించేందుకు కార్యాచరణ చేపట్టాల్సిందిగా తాజా సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వు ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ చర్చించింది. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, ప్రజారోగ్య ఇంజనీర్ డిపార్ట్‌మెంట్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం వహించిన అధికారులపై చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో ఎవరైనా అక్రమంగా భవన నిర్మాణ వ్యర్థాలు నదీ పరివాహక ప్రాంతంలో డంపింగ్ చేస్తే కఠిన చర్యలతో పాటు హెవీ పెనాల్టీలు విధిస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరించారు. రామలింగేశ్వర నగర్‌లోని స్మశానికి దిగువన నదీ గర్భంలో భవన నిర్మాణ వ్యర్థాలు డంపింగ్ చేస్తున్న ప్రదేశాన్ని ఆయన వీఎంసీ ఉన్నతాధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడున్న పరిస్థితులు గమనిస్తుంటే కొన్ని రోజులుగా యథేచ్ఛగా భవన నిర్మాణ వ్యర్థాలు అక్రమంగా డంపింగ్ చేస్తున్నారన్న విషయం స్పష్టమవుతున్నదన్నారు. ఈ విధంగా అడ్డూఅపూ లేకుండా డంప్ చేయటం వల్ల వర్షాకాలంలో వచ్చే వరద ప్రవాహానికి ఆటంకం కలగడమే కాకుండా స్వచ్ఛమైన నీరు కలుషితమై పర్యావరణానికి నష్టం ఏర్పడుతుందన్నారు. వ్యర్థాలను డంప్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ అపరాధ రుసుం విధించటం జరుగుతుందని, అలాగే డంపింగ్‌ను అడ్డుకోకుండా అలసత్వం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా ఉండేందుకు ఈ నెల 23న నగరంలోని బిల్డర్స్ అసోసియేషన్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. 2014-19 మధ్యలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు నగరంలో కన్‌స్ట్రక్షన్ అండ్ డెమోలిష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభిస్తే గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణివల్ల అది ఆగిపోయిందన్నారు. త్వరలోనే దానిని ప్రారంభించి భవన నిర్మాణ వ్యర్థాలని ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌కి తరలిస్తామని తెలిపారు. ప్రాసెసింగ్ చేయడం ద్వారా వచ్చే మెటీరియల్‌తో పేవర్ బ్లాక్స్, మ్యాన్ హోల్ మూతలు ఇతర వస్తువుల తయారీకి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. అక్రమ కార్యకలాపాల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని మరలా పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ ఇన్‌చార్జి సిఎంఒహెచ్ గోపాలకృష్ణ నాయక్, ఈఈ సామ్రాజ్యం, శానిటరీ సూపర్‌వైజర్ బాలాజీ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

సిబ్బందికి డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ శిక్షణ ఇవ్వాలి

వీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ డా. చంద్రశేఖర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రకృతి వైపరీత్యాలతో సంభవించే వరదలతో లోతట్టు ప్రాంతాలు, కొండ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు అక్కడ విధులు నిర్వహిస్తున్న ఆఫీసర్లకు డిజాస్టర్ రిస్క్ రెడక్షన్ ట్రైనింగ్ నిర్వహించాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆదేశించారు. గతేడాది సెప్టెంబర్‌లో భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల సంభవించిన విధ్వంసం ఈఏడా వచ్చిన దాన్ని తట్టుకునేందుకు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు ఫస్ట్ ఎయిడ్, సెర్చ్ అండ్ రెస్క్యూ, ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్, ఎమర్జెన్సీ ఫీడింగ్ అండ్ వెల్ఫేర్, కమ్యూనికేషన్ అండ్ డామేజ్ అసిస్టెంట్ తదితర అంశాలతో కూడిన ట్రైనింగ్‌ను ప్రతి వార్డు అధికారికి ఇవ్వాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ, రామకృష్ణాపురం, ఉడా కాలనీ, రాజరాజేశ్వరి పేట, ఆంధ్రప్రభ కాలనీ, మధ్యకట్ట, ఎల్బీఎస్ నగర్, లూనా సెంటర్, నందమూరి నగర్, అజిత్‌సింగ్ నగర్, సుబ్బరాజు నగర్, దేవినగర్, పటేల్ నగర్, జ్యోతి నగర్, ఊర్మిళా నగర్, పాత రాజరాజేశ్వరి పేట, మిల్క్ ఫ్యాక్టరీ ఏరియా, రాజరాజేశ్వరి నగర్, మహానాడు రోడ్, బ్యాంక్ కాలనీ, ఏపీఐఐసీ కాలనీ, కృష్ణలంక, రామలింగేశ్వర నగర్ ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలుగా గుర్తించినట్లు తెలిపారు. అక్కడున్న ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆరోగ్యం పై అవగాహన అవసరం

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రపంచ సికిల్ సెల్ వ్యాధి దినోత్సవం ను పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సికిల్ సెల్ అనీమియా వ్యాధి అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యురాలు శ్రావిక, విద్యుల్లత మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వివరించారు. ఈ విషయమై ఎంపీడీవో జే.విమాదేవి ఆధ్వర్యంలో గ్రామ వీధులలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్, ఎం పి హెచ్ ఈ ఓ చంద్రశేఖర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కి దారేది..? చెరువులు దాటేదెట్లా!

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలో దారులు చెరువుల్లా ఉండటంతో విద్యార్థులు బడికి వెళ్ళాలంటే ఆందోళన చెందుతున్నారు. గోపువానిపాలెం అండర్ పాస్ చెరువులా ఉండటంతో శాయిపురం మర్రివాడ గోపువానిపాలెం నుంచి తాడంకి పాఠశాలకు రావాల్సి వుంది. అండర్ పాస్ లో మోకాళ్ళ లోతు నీరు గుంతలలో ఉండటంతో సైకిళ్ళు పుస్తకాలు మోసుకురావాలంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే స్పందించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్య భారతీ ఆధ్వర్యంలో యోగాసనాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, పులిగడ్డ రెసిడెన్షియల్ స్కూల్లోని విద్యార్థులచే యోగాసనాలు వేయిం చారు. గురువారం ఆరోగ్య భారతి ఆధ్వర్యం లో యోగాసనాలు చేయించారు. కార్యక్రమం లో భాగ్యభారతి ప్రథమ చికిత్స ప్రముఖ్ డాక్టర్ వంగర శేషగిరిరావు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మునగాల ఉదయ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు కొండవీటి రవీంద్రబాబు పులిగడ్డ రెసిడెన్షియల్ స్కూల్ అధ్యాపక బృందం తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాముల్వండి

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేసే అడుగుల్లో భాగంగా మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తోంది.. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ ఆకర్ష ఫౌండేషన్, హెల్త్ కేర్, నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా తోడైతే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే చిన్నారుల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నామని.. ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజలను కూడా చైతన్యవంతులను చేసేందుకు ఈగిల్ భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నామన్నారు. సమావేశంలో డా. శంకర్ (ఆకర్ష ఫౌండేషన్)తో పాటు హెల్త్ కేర్ ఎన్జీవో, నవజీవన్ బాల భవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర- మోపిదేవి: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ మోపిదేవిలో రావివారిపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలోని మందుల విభాగాన్ని, ప్రయోగశాలను కలెక్టర్ పరిశీలించి ఏ మందులు అందుబాటులో ఉన్నాయి ముఖ్యంగా పాముకాటు విరుగుడు మందు, రాబిస్ వ్యాధి మందులు ఉన్నాయా లేదా విచారించారు. ఏ ఏ రకాల పరీక్షలు చేస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడి రోగులను నాగినేని రామారావు, లక్ష్మీ సులోచన, తుమ్మల శంకర్రావు తదితరులను వైద్యం ఎలాగుంటుందని, డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ రావి దుర్గావాణి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింది భవనంలో గదులు సరిపోక వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని పై భవనం సరిగా పూర్తికాక ఇంకా అప్పగించలేదని దాన్ని అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత రహదారులు భవనాల ఇంజనీర్లకు ఫోన్ చేసి పై అంతస్తు భవనాలను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అదనపు డి ఎం హెచ్ ఓ వెంకటరావు, తహసీల్దారు శ్రీవిద్య, ఎంపీడీవో స్వర్ణ భారతి, పిహెచ్ సి డాక్టర్లు అనిల్ కుమార్, లక్ష్మీనాథ్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర, కూచిపూడి : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం మొవ్వ మండలంలోని కాజలో వరిపంటలో అధికదిగుబడులకు సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్.డి.సుధారాణి మాట్లాడుతూ వరి పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే విత్తన శుద్ధి కచ్చితంగా చేసుకోవాలి, రసాయన ఎరువులు తగ్గించుకొని, పురుగు మరియు తెగుళ్ళ మందులు అవసరం మేరకు మందులు వాడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సస్య పోషణశాస్త్రవేత్త డాక్టర్ ఎం వెంకటలక్ష్మి మాట్లాడుతూ సార్వ పంటకు అనువైన వరి రకాలు, ఆరోగ్యవంతమైన నారు పెంచడానికి తగు సూచనలు, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం గురించి వివరించారు. సస్యరక్షణశాస్త్రవేత్తశాస్త్రవేత్త డాక్టర్ కే రేవతి మాట్లాడుతూ పురుగు మరియు తెగుళ్ళ మందులు గురించి, తెగుళ్ల నివారణ గురించి వివరించారు.

21న 'యోగాంధ్ర' విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 21న యోగాంధ్ర విజయవంతానికి సచివాలయ ఉద్యోగులు సన్నిద్ధమవుతున్నారు. కూచిపూడిలో ఎంపిక చేసిన ఎనిమిది ప్రాంగణాల్లో పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి కే.పుష్పనాథం పర్యవేక్షణలోసచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో యోగా చేశారు. 21 గ్రామపంచాయతీలో 144 ప్రదేశాల్లో యోగా నిర్వహణకు ఆయా సచివాలయాల ఉద్యోగులు సన్నాహాలు చేస్తున్నారు. యోగాలో పాల్గొనటానికి మండలంలో 21109 లక్ష్యం కాగా 23,400 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఆయా గ్రామాల కార్యదర్శులు వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం డివిజనల్ స్థాయి డెవలప్‌మెంట్ అధికారి(ఉయ్యూరు) యోగ నిర్వహణపై పంచాయతీ కార్యదర్శుల, సమావేశ నిర్వహించారు.

వరద ముంపు ప్రాంతాలపై సమీక్ష

విశాలాంధ్ర-పెదపారుపూడి : వరద ముంపు గ్రామాల ప్రజలతో సమావేశమైనట్లు మండల తహసీల్దార్ బి. శ్రీను నాయక్ గురువారం తెలిపారు. మండలంలోని మోపర్రు, వింజరంపాడు, నాగాపురం గ్రామాలు గత ఏడాది వర్షపు నీరు వరద రూపంలో వన్నేరు, బుడమేరు లోకి ప్రవేశించి బుడమేరు, వన్నేరు గట్లు తెగి ఆయా గ్రామాల పొలాలు మునిగి ఇళ్లల్లో కూడా వచ్చి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎస్ శ్రీనివాస రావు, ఇరిగేషన్, డ్రైనేజీ, ఫిషరీస్, పంచాయతీరాజ్, ఎంపిటిసి, సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న డీఎస్సీ పరీక్షలు

విశాలాంధ్ర-పెడన: మండలంలో నందమూరు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో గురువారం ప్రశాంతంగా నిర్వహించినట్లు అడ్మిట్ పి. అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పరీక్ష 182 మంది విద్యార్థులకు 179 మంది హాజరయ్యారని ముగ్గురు గైర్హాజరయ్యారని తెలిపారు.

యోగా నిర్వహణపై సమీక్ష

ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని పెడన మున్సిపల్ కమిషనర్ లింగం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. యోగా నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

బనకచర్ల ప్రాజెక్ట్ రాష్ట్రానికి గుదిబండ : వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-బనకచర్ల భారీ ప్రాజెక్టు రాష్ట్ర ప్రజలకు గుదిబండగా మారుతుందని, మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా రూపొందుతుందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి విమర్శిం చారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు అంచన వ్యయం 81 వేల 900 కోట్లు అని, భవిష్యత్తులో రెండు లక్షల కోట్ల రూపాయలకు పెరిగినా గత అనుభవాల రీత్య ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత అప్పుల పాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు 50 శాతం విదేశాల నుండి, 20 శాతం కేంద్ర ప్రభుత్వం నుండి, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం నుండి, మరో 20 శాతం కాంట్రాక్టర్ల నుండి పెట్టుబడులు సమకూర్చుకుంటామని రాష్ట్రప్రభుత్వం తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 48 వేల ఎకరాల భూ సేకరణ అవసరమని, అందులో 16 వేల ఎకరాల అటవీ భూమిని సేకరించాలని, 38 కిలో మీటర్ల మేర టన్నల్స్ తవ్వాలన్నారు. 400 మెగావాట్ల విద్యుత్ అవసరమని, 417 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్స్ త్రవ్వాలని బొల్లాపల్లి, బనకచర్ల వద్ద రిజర్వాయర్లు నిర్మించాలని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న పోలవరం, వెనుగొండ, తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా అన్నమయ్య, జరికోన, పించ, ఉత్తరాంధ్ర సుజనా స్రవంతి లాంటి ప్రాజెక్టులు గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయని, వాటిని పూర్తి చేయకుండా మరో భారీ ప్రాజెక్టు 82 వేల కోట్లతో ప్రతిపాదించడం రాష్ట్రానికి మంచిది కాదన్నారు.

వడ్డెర్ల సంక్షేమ సారధి సీఎం చంద్రబాబు : మల్లె ఈశ్వరావు

విశాలాంధ్ర-గుంటూరువైద్యం : వడ్డెర్ల పక్షపాతి.. సంక్షేమ సారధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఏపీ వడ్డెర కార్పొరేషన్ కార్యాలయం నందు మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ ఏపీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌కు, నా జాతి వడ్డెర్లకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్లు తెలిపారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మంగళగిరిలో నిర్వహించిన 'జయహో బీసీ సదస్సు'లో వడ్డెర కుల వృత్తి అయిన క్వారీ భూముల్లో సొసైటీలకు సముచిత స్థానం కల్పిస్తానన్న హామీ మేరకు ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలోనే బీసీలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమ న్నారు. గత వైసీపీ ప్రభుత్వం కులవృత్తుల్లో వడ్డెరలను అనేక ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. ఏ కష్టం వచ్చినా నా వంతుగా నేను శ్రమించి కూటమి ప్రభుత్వా నికి అండగా ఉంటానని, చంద్రబాబు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా శిరసా వహిస్తానన్నారు. టీడీపీ పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చంద్ర గిరి బాబు, 29వ డివిజన్ ఉపాధ్యక్షులు రాంప్రసాద్, రామ్‌లక్ష్మణ్, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

టీబీ ముక్తభారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ సర్వే

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి మండల గ్రామం అంగల కుదురులో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి, సర్వే చేసి, స్క్రీనింగ్ చేయడం జరిగిందని తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ తెలిపారు. 2030 నాటికి క్షయవ్యాధి లేని భారతదేశంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్ని స్తుందని అందులో భాగంగానే ప్రజలకు క్షయ వ్యాధిపై అవగా హన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గిపో వడం, ఆకలి లేకపోవడం, అలసట, కళ్ళెలో రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే తెనాలి గవర్న మెంటు ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో తెనాలి టిబి హెచ్‌వి వాకా దిలీప్‌కుమార్, అంగలకుదురు 2 ఎమ్ ఎల్ హెచ్ పి సౌజన్య, ఆశాకార్యకర్తలు సమాధానం అమూల్య, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : నగర మేయర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలోని శివారు ప్రాం తాలలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలి పారు. గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని 50, 4వ డివిజన్లలో రూ.75.50 లక్షలతో త్రాగునీటి పైపు లైన్లు, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు ఏర్పాటు చేయడానికి తూర్పు శాసనసభ్యులు నసీర్ అహ్మద్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భ ంగా మేయర్ మాట్లాడుతూ గుం టూరు శివారు ప్రాంతాలలో ప్రధా నంగా త్రాగునీరు, రోడ్లు, డ్రైన్లు ఏర్పా టుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ మేరకు ఇప్పటికే కౌన్సిల్, స్టాండింగ్ కమిటీ సమావేశా లలో అభివృద్ధి పనుల నిర్వహణకు అనుమతులు మంజూరు చేశామ న్నారు. నగరంలో డివిజన్ల వారీగా కార్పొరేటర్ల నుంచి వసతుల పై ప్రతి పాదనలు తీసుకొని ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నామ న్నారు. నిర్వహించే పనులు నిర్దేశిత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, ఇంజ నీరింగ్ అధికారులు పనులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశిం చారు. తూర్పు శాసనసభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, సదరు పనులనన్నింటిని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దశల వారీగా పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీవీఐటీ స్నాతకోత్సవం

విశాలాంధ్ర-పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళా శాల స్నాతకోత్సవ వేడుక లను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ స్నాత కోత్సవ వేడుకలలో క్లాస్ ఆఫ్ 2025కు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు బం గారు పతకం, ప్రశంసా పత్రాలతోపాటు 1195 మంది పట్టభద్రులకు డిగ్రీలు ప్రధానం చేసారు. ఈ వేడుకలో భారతీయ సంస్కృతిని ప్రతిభంబించేలా విద్యార్థులు సాంస్కృతిక వేషధారణలో ఆకట్టుకు న్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, వీవీఐటీ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వీవీఐటీయూ వైస్ చాన్స్‌లర్ కొడాలి రాం బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా 2021-2025 విద్యా సంవత్సరానికి గాను అత్యుత్తమ ప్రతిభ కనబరచి కళాశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని పరుచూరి బిందు రేణుకకు వాసిరెడ్డి వెంకటాద్రి బంగారు పతకాన్ని అందచేసారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.మధుమూర్తి మాట్లా డుతూ ప్రతిఒక్క విద్యార్థి డిగ్రీ పట్టా వెనుక ఎంతో మంది విద్యార్థుల తల్లి దండ్రుల త్యాగాలు ఉంటా యన్నారు. డిగ్రీ అంటే కేవలం పట్టా మాత్రమే కాదు జ్ఞానాన్ని సంపాదించ టమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐటీ, హెల్త్‌కేర్, ఆక్వా రంగాలలో అనేక అవకాశాలను కల్పిస్తుందని స్టార్టప్ కంపెనీలను స్థాపించి ఉద్యోగ నియమకాలను అందించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని సూచించారు. విజన్ 2047లో యువత ముఖ్య భూమికను వారివారి రంగాలలో రాణించి రాష్ట్ర, దేశ ప్రగతికి తోడ్పడాలని అన్నారు. నిజమైన అకడమిక్ జర్నీ నేటి నుంచి మొదలైనదని ప్రొఫెషనల్‌గా, పర్సనల్‌గా తమని తాము మలుచుకోవాలని సూచించారు. వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లా డుతూ విద్యార్థులు భవిష్యత్ ప్రపంచంలోనికి అడిగిడుతున్నారని, ఎదురయ్యే సవాళ్ళను అదిగమించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి తమవంతు సహాయం అందించాలని, తల్లిదండ్రులకు, మాతృభూమికి మంచి చేయాలని సూచించారు. కొడాలి రాంబాబు మాట్లాడుతూ 2007 లో ప్రారంభమైన వీవీఐటీ కళాశాల అనతికాలంలోనే అనేక విజయాలను సొంతం చేసుకొని 2025లో విశ్వవిద్యాల యంగా ఎదిగిందని తెలిపారు. వీవీఐటీ విశ్వవిద్యాలయం విద్యార్థులకు సంపూర్ణ విద్యను, క్రమశిక్షణను అందిస్తున్నదని, పరిపూర్ణవంత మైన పౌరులుగా తీర్చిదిద్దుతు ందని చెప్పారు. అనంతరం డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి కళాశాల వార్షిక ప్రణాళికను భవిష్యత్తు కార్యా చరణను ఈ వేడుకలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీ వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, సెక్రెటరి ఎస్.బదరి ప్రసాద్, జాయింట్ సెక్రెటరి మామిళ్ళపల్లి శ్రీకృష్ణ, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు పాల్గొన్నారు.

'మీ కోసం' బీమాను తీసుకువచ్చిన బజాజ్ అలియంజ్

విశాలాంధ్ర-గుంటూరు: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్ నివాసుల నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి శ్రద్ధతో రూపొందించబడిన 'మీ కోసం' అనే ఒక సరికొత్త హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి డాక్టర్ తపన్ సింఘేల్ తెలిపారు. 'మీ కోసం' అనేది కేవలం ఒక హెల్త్ ప్లాన్ మాత్రమే కాదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొం దించబడిన కవరేజ్‌తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను రాష్ట్ర ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి చూపే నిబద్ధత అన్నారు. ప్రాంతాల వారీగా ఆరోగ్య సంరక్షణ సవాళ్లు, ఖర్చులు మరియు అందుబాటులో ఉండే చికిత్స మారుతుంటాయి అని అర్థం చేసుకున్న బజాజ్ అలి యంజ్, అందరికీ ఒకే రకమైన పరిష్కారం అందించడా నికి బదులుగా వ్యక్తిగతీకరించిన కవరేజ్ అందించడానికి 'మీ కోసం' ను రూపొందించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆసుపత్రి మౌలిక సదుపాయాలు మరియు ధరలను దృష్టిలోఉంచుకుని రాష్ట్రంలో నివసించే ప్రజలు తమకు అవసరమైన రక్షణను పొందే విధంగా ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారికోసం రూపొందించబడిందని చెప్పారు. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపొందించబడిన 'మీ కోసం' ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ప్రత్యేకంగా కస్టమైజ్ చేయబడిన ప్రీమియంలతో విస్తృతమైన కవరేజ్ అందిస్తుంది. పాలసీ వ్యక్తిగత మరియు ఫ్లోటర్ వేరియంట్లలో అందుబాటులో ఉందని, ఈ కారణంగా ఇది వ్యక్తులకు మరియు కుటుంబాలకు ఒక అనుకూలమైన పరిష్కారంగా నిలుస్తుందన్నారు. రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఉండే ఫ్లెక్సి బుల్ ఇన్సూరెన్స్ మొత్తం ఎంపికలతో, యువ ప్రొఫెష నల్స్ నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ వారి ప్రత్యేక హెల్త్‌కేర్ అవసరాలకు తగిన కవరేజ్ ఎంపికను 'మీ కోసం' అందిస్తుందని తెలిపారు.

భవిష్యరెడ్డికి ర్యాంక్

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గం బొల్లా పల్లి మండలం పమిడి పాడు గ్రామానికి చెందిన విద్యార్థిని కొత్త భవిష్యరెడ్డి నీట్ 2025 ఫలి తాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 1649వ ర్యాంక్ సాధిం చడంపై వైసీపీపార్టీ పీఏసీ మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆమెను ప్రత్యే కంగా అభినందించారు. బొల్లా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయిలో ఇలాంటి గొప్ప విజ యం సాధించడం గర్వకారణం. కొత్త భవిష్యరెడ్డి లాంటి విద్యార్థులు యువతకి ప్రేరణగా నిలుస్తారు. ఆమె విద్యా భవిష్యత్తు మరింత ఉన్నత స్థాయికి చేరాలని మన స్ఫూర్తిగా ఆశిస్తున్నాను" అని తెలిపారు. విద్యారంగంలో ప్రతిభను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటా మని బొల్లా బ్రహ్మనాయుడు హామీ ఇచ్చారు.

విశాలాంధ్ర

అర్జీలు పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కమిషనర్, మున్సిపల్ అధికారుల సహకారంతో నగరంలోని శానిటేషన్,వీధి దీపాలు, కుక్కల బెడద సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజలు, అధికారుల నుండి ఎమ్మెల్యే మాధవి గురువారం అర్జీలు స్వీకరించారు. అనేక సమస్యలపై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను పరిష్కరించాలన్నారు.

కిట్స్ కాలేజీలో 20, 21 తేదీల్లో 'జాతీయ సదస్సు' : డాక్టర్ శిరీష

- ముఖ్య అతిథులుగా ఐఎస్ఏ అధ్యక్షురాలు డాక్టర్ విజయ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు విజనంపాడు సమీపంలో ఉన్న కెకెఆర్ అండ్ కెఎస్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)కాలేజీ నందు ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజులు పాటు జాతీయ స్థాయి సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆడియాలజిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్ ఫథాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనుందని ఆ అసోసియేషన్ వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఆర్.శిరీష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, లలితాసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, హెలెన్ కెల్లర్ చైర్మన్ (హైదరాబాద్)పి.ఉమ్మర్ ఖాన్, ఎవైజెఎన్ఐఎస్‌హెచ్‌డీ అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, కెకెఆర్ అండ్ కెఎస్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ చైర్మన్ కొయ సుబ్బారావు, ఎంఎఎ ఇన్స్టిట్యూట్ అపర్ణలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. దేశ విదేశాల నుంచి ప్రతిష్టాత్మకమైన స్పీకర్లు పాల్గొంటారని, భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు భారీ సంఖ్యలో ఈ జాతీయ సదస్సుకు హాజరౌతారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల మధ్య జ్ఞాన పరస్పర మార్పిడి కోసం ఓ గొప్ప వేదికగా నిలుస్తోందని డాక్టర్ శిరీష వెల్లడించారు.

వినుకొండలో ప్రత్యేక పారిశుద్ధ్యం

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసన సభ్యులు జీవి ఆదేశాల మేరకు కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్ సూచనల మేరకు స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు పురపాలక సంఘం పరిధిలో యోగాంధ్ర కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు.

పూర్తి పారదర్శకతతో శంకర్ విలాస్ బ్రిడ్జిని నిర్మిస్తాం: మేయర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర ప్రజలు చిరకాలంగా ఎదురుచూస్తున్న శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అన్ని జాగ్రత్తలతో నిర్మిస్తామని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ బెటర్ శంకర విలాస్ ఫ్లై ఓవర్ నాయకులు స్థానిక అశోక్‌నగర్‌లోని మేయర్ నివాసంలో గురువారం మేయర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం ప్లాన్‌లో కొన్ని ఇబ్బందులు గుర్తించామని సర్వీస్ రోడ్డుకు అవసరమైన 30 అడుగుల మేర విస్తరిస్తామని ఆర్‌యుబీ నిర్మాణం అవసరమని గుర్తించామని అందుకు అనుగుణంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఎల్ఎస్ భారవి మాట్లాడుతూ బహుళ ప్రయోజనాలను భవిష్యత్ తరాల అవసరా లను తీర్చే విధంగా ఫ్లై ఓవర్ నిర్మాణంలో అవసరమైన నిధులను కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్‌యుబీ ముందుగా నిర్మించి సింగల్ పిల్లర్‌పై ఫ్లై ఓవర్ హిందూ కళాశాల కూడలి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్మించగలిగితే రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్య పట్టణమైన గుంటూరు 100 సంవత్సరాల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం దోహదం చేసినట్లు అవుతుందని చెప్పారు. వినతిపత్రం అందించిన వారిలో ప్రముఖ ఆడిటర్ పీవీ మల్లికార్జునరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, అవధానుల హరి, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

మెరికపూడిలో సికిల్ సెల్ డే

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండల పరిధిలోని మెరికపూడి గ్రామంలో ప్రపంచ సికిల్ సెల్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఆరోగ్య పర్యవేక్షకులు కె.సుదర్శన్ రాజు మాట్లాడుతూ ఇది జన్యు పరంగా వచ్చే వ్యాధి అని, రోగ నిర్ధారణ అయినా వారికీ హైడ్రాక్సి యూరియా అనే మాత్రలు ఇవ్వడంతో పాటు ఫోలిక్ ఆసిడ్ అనే మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

22న జిల్లా ఫుట్‌బాల్ సెలక్షన్స్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన పేరే చర్ల గ్రౌండ్ నందు జూనియర్ బాయ్స్ (2010, 2011) కేటగిరి సంబం ధించి గుంటూరు జిల్లా ఫుట్ బాల్ సెల క్షన్స్ జరుగుతాయని గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ కుమ్మర క్రాంతి కుమార్, జిల్లా సెక్రటరీ దుర్గా మోహన్‌లు గురువారం తెలియజేశారు. ఈ సెలెక్షన్స్‌లో ఎంపికైన వారు నల్లమల జోన్ లీగ్ మ్యాచ్‌లో జరగబోయే టోర్నీలో పాల్గొంటారని, సెలక్షన్స్‌లో పాల్గొను వారు ఆధార్ కార్డు, డేట్ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, పాస్ పోర్టు సైజ్ ఫోటో తీసుకొని ఆది వారం ఉదయం 8:00 గం.కు కోచ్ బ్రహ్మంకి (ఫోన్ నెంబరు 733 75 85790) రిపోర్ట్ చేయాలని తెలిపారు.

21న మెగా యోగాంధ్ర

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 21న అంతర్జాతీయయోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తెనాలి పట్టణంలో పురపాలక సంఘ కార్యాలయం ఎదురుగా వున్న గాంధీ మెయిన్‌రోడ్డు, పురవేదిక వద్ద మెగా యోగా కార్యక్రమం సుమారు 500 మంది విద్యార్థులచే జరుగుతుందని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ లక్ష్మీపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమా నికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహిస్తారని చెప్పారు. రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసన మండలి సభ్యులు అలపాటి రాజేంద్రప్రసాద్‌లు ముఖ్య అతి థులుగా పాల్గొంటారని చెప్పారు. ఉదయం 6 గంటల నుండి 8.30 గంటల వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

దేశానికి ధృవతార రాహుల్ గాంధీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : త్యాగనిరతి కలిగిన వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రాహుల్ గాంధీ నేడు దేశానికి ధృవతారగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ కుమార్ అన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గొప్ప దార్శనికుడని, భారత్ జోడో యాత్ర ద్వారా దేశాన్ని ఐక్యత వైపు నడిపిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, నాయకులు గద్దం పాల్ విజయ్‌కుమార్, జొన్నలగడ్డ వెంకటరెడ్డి, కరీం, బ్రహ్మం పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో: గుంటూరు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టా జవహర్ బాబు ఆధ్వర్యంలో భారతదేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె పవన్ తేజ, ప్రధాన కార్యదర్శి పగడాల ప్రసాద్, జిల్లా కార్యదర్శి నీలం జయరాం, ఆదమ్ షఫీ, వెంకట్, హరికృష్ణ, హేమంత్ పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి రాహుల్: మస్తాన్‌వలి మాజీ ఎమ్మెల్యే : దేశానికి మార్గం చూపే నాయకుడు, యువ తకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి అన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఆయన ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ నిస్వార్థ పోరాటానికి నినాదం రాహుల్ అని, ప్రేమ, న్యాయం, సమానత్వం కోసం నిలిచిన నాయకుడు ఆయన అని కొనియాడారు.

జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : వచ్చే నెల 5న జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేసే విధంగా పోలీసులు, అధికారులు చొరవ చూపాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి కోరారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణంలో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పోలీసులు, అధికారులు కక్షిదారులకు ముద్దాయిలకు రాజీ వలన కలిగే ప్రయోజ నాలు, లాభాలపై అవగాహన కలిగించాలన్నారు. రాజీ మార్గం ద్వారా పరిష్కరించుటకు తమ సహకారం అందిం చాలని కోరారు. సమావేశంలో పొన్నూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ బాజీసాహెబ్, సీనియర్ న్యాయవాది పొందుగల జయరాజు, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రెసిడెంట్ హేమంత్ కుమార్, పులిపాక రామారావు, రేపల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాడీపేటలో సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు బ్రాడీపేటలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ నగర కార్యదర్శి కొత్తకోటి ప్రసాదు, 32వ వార్డు కూటమి నాయకులు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు 32వ డివిజన్ వార్డు బ్రాడీపేటలోని షిర్డీ సాయి అంధుల పాఠశాల, ఓంకార క్షేత్రం దగ్గర చిన్నపాటి వర్షానికి మోకాలు లోతు వర్షం నీరు చేరి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని, అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. గత మూడు నెలలుగా శానిటరీ సిబ్బంది తగ్గటం వల్ల కాలువలు శుభ్రపరచటానికి ఎక్కువ సమయం పడుతుందని చెప్పారు. అదేవిధంగా వీధి లైట్ల సమస్యలు కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షుడు కొండూరు కిషోర్, కార్యదర్శి ఫణీంద్రశర్మ, శరత్, సకల నాగార్జున, పొలిశెట్టి రాంబాబు, నోరి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పోస్టర్‌ను తహశీల్దార్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తహశీల్దార్‌తో చర్చించారు. వినియోగదారుల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మురికిపూడి ప్రసాద్ మాట్లాడుతూ గ్యాస్ డెలివరీ ఛార్జీలు, గ్యాస్ సిలిండర్ల డెలివరీ లోపాలు, పెట్రోల్ బంకులలో వినియోగదారులకు జరుగుతున్న సౌకర్య లోపాలు తదితర అంశాలపై తహసీల్దార్‌తో విపులంగా చర్చించినట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌ను కోరడం జరిగిందని, తహశీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం వినియోగదారుల హక్కుల పోస్టర్‌ను తహసీల్దార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రవి నాయక్ కోశాధికారి బేబీ విక్రమ్, కార్యదర్శి పోలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

విశాలాంధ్ర-చిలకలూరి పేట : యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నివిశాఖపట్నం కేంద్రంగా, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారని, యోగాంధ్ర కార్యక్రమం ద్వారా పలు ప్రపంచ రికార్డులు సాధించడంతో పాటు ఏపీని దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ కూడా పాల్గొనటం విశేషమన్నారు.

పరిశ్రమ అభివృద్ధిలో ఉద్యోగులే ముఖ్యం

విశాలాంధ్ర-రెంటచింతల : పరిశ్రమ అభివృద్ధిలో ఉద్యోగుల శ్రమే ముఖ్యమని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ ఉపాధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు అన్నారు. సంస్థ 20వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఫ్యాక్టరీ ఆవరణలో ప్రపంచశాంతి కోరుతూ హోమం నిర్వహించారు. సిబ్బంది ఐక్యంగా నిరంతరం శ్రమదానం వల్లనే వందలాది మందికి ఉపాధి అవకాశాలు, దత్తత గ్రామాలలో సంక్షేమం, అభివృద్ధి పనులు ప్రభుత్వానికి పన్నుల రూపేణ కోట్లాది రూపా యలు చెల్లించటం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సంస్థ మరిన్ని విజయాలు సాధించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా అందరూ తోడ్పాటు నివ్వాలని కోరారు. క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహకాలు అంద జేశారు. కార్యక్రమంలో కమర్షియల్ మేనేజరు ధర్మారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక దృఢత్వం : భాష్యం రామకృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢత్వం ఏర్పడుతుందని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. యోగాంధ్రలో భాగంగా భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యం లో మూడు రోజుల పాటు యోగోత్సవ్ పేరిట నిర్వహించనున్న యోగా కార్యక్రమాన్ని మొదటి రోజు లాంఛనంగా ఇన్నర్ రింగురోడ్డులోని భాష్యం గరుడ క్యాంపస్‌లో గురువారం ఛైర్మన్ రామకృష్ణ ప్రారంభించారు. ప్రపంచ దేశాలు సైతం యోగాను ఆచరించి అద్భుతమైన ఫలితా లను పొందుతున్నాయన్నారు. భాష్యం రామకృష్ణ విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేసి యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్‌లు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

మా క్లైయింటు గుంటూరు జిల్లా, గుంటూరు, హారిక విల్లా అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 301, శాంతినగర్, 1వ లైన్ వాస్తవ్యులు **బొంతు సాంబిరెడ్డి గారి కుమారుడు బొంతు సత్యనారాయణ రెడ్డి గారి** సంజాయషి పొంది యావన్మందికి తెలియజేయుమనది ఏమనగా ఈ దిగువ షెడ్యులు దాఖలా ఆస్తికి సంబంధించిన **విక్రయ దస్తావేజు నెం.588/2025 డి. 18-01-2025** కు లింకు దస్తావేజులు అయిన **(1) విక్రయ దస్తావేజు నెం. 1210/1996 డి.17-07-1996 (2) విక్రయ దస్తావేజు నెం. 1605/1996 డి.23-07-1996. (3) దఖలు సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 2455/2016 డి. 15-06-2016, (4) సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 2455/2016 కు రద్దు దస్తావేజు నెం.2659/2019 డి.30-05-2019,** పై దస్తావేజులును రిజిస్ట్రేషన్ నిమిత్తం మా క్లైయింట్ ఇంటి దగ్గర నుండి పెదకాకాని రాగా బస్టాండ్ సమీపంలో పై తెల్పిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఎక్కడ వేదికిననూ దొరికియుండలేదు. పై తెల్పిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు. అట్లుగాక సదరు దస్తావేజులు ఉపయోగించి క్రయవిక్రయాలు గాని, అగ్రిమెంట్లు గాని జరిపిన యెడల అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యులు : 1వ ప్రతి: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్.రిజి. యిలాక, పెదకాకాని మండలం, నంబూరు గ్రామ పంచాయతి ఏరియాలో చేరిన నంబూరు గ్రామము నుండి గొల్లమూడి గ్రామము వెళ్ళు రోడ్డుకు పడమర వైపున గల నంబూరు గ్రామము తాలుకా, డి.నెం.377-1-ఎ2 దాఖలా య. 0-29 సెంట్లు స్థిరాస్తి శేరి మాగాణి భూమికి హద్దులు **తూర్పు:** 2వ అయిటం య.0.31 సెంట్లు భూమి హద్దు. **దక్షిణం:** అల్లు మురళి గారి భూమి హద్దు, **పడమర:** భీమవరపు కోటేశ్వరమ్మ గారి భూమి హద్దు. **ఉత్తరం :** సర్కార్ డొంక.

2వ ప్రతి: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్. రిజి. యిలాక, పెదకాకాని మండలం, నంబూరు గ్రామ పంచాయతి ఏరియాలో చేరిన నంబూరు గ్రామము నుండి గొల్లమూడి గ్రామము వెళ్ళు రోడ్డుకు పడమర వైపున గల నంబూరు గ్రామము తాలుకా, దస్తావేజు దాఖలా డి.నెం.722-1 మింజుమలె య.2-20 సెంట్లు, మింజుమలె య.0.31 సెంట్లు భూమి అయి ఉండి దరిమిల రెవిన్యూ రికార్డులు అయిన అదంగల్ మరియు 1బి నమూనా దాఖలా డి.నెం. 722-1-బి రు దాఖలా య.0.31 సెంట్లు స్థిరాస్తి శేరి మాగాణి భూమికి హద్దులు **తూర్పు:** సర్కార్ డొంక, **దక్షిణం:** అల్లు మురళి గారి భూమి హద్దు, **పడమర:** పై 1వ ప్రతి య.0.29 సెంట్లు భూమి హద్దు. **ఉత్తరం :** సర్కార్ డొంక.

మంగళగిరి,
డి.18-06-2025.

శీలం చైతన్య, నంబూరు నాగేశ్వరరావు
న్యాయవాదులు, మంగళగిరి.
సెల్ : **9346219557, 9676944887**

రాష్ట్రంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న జగన్‌రెడ్డి

- ఏపీ ఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జగన్ రెడ్డికి బీహార్ నుంచి వచ్చి అల్లర్లు చేసే మురాకి తేడా లేదని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రి యల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)ఛైర్మన్ దేగల ప్రభాకర్ ఆరోపిం చారు. గురువారం అర్బన్ టీడీపీ కార్యాల యంలో ఛైర్మన్ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ కళ్లు మూసుకుని పాలు తాగే పిల్లి తనను ఎవరూ చూడడం లేదనుకున్నట్లుగా జగన్ రెడ్డి కూడా అదేవిధమైన భ్రమల్లో మునిగి తేలుతు న్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండి పడ్డారు. రాజారెడ్డి రాజ్యాంగం అమల్లోకి వస్తుంది..అడ్డొచ్చిన వారిని రప్పా రప్పా నరుక్కుంటూ పోతాం..అంటూ ప్లకార్డు లతో ర్యాలీలు చేపట్టడం జగన్ రెడ్డి క్రిమి నల్ ఐడియాలజీకి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ కుట్ర రాజకీయాలను ప్రజలు ఛీ కొడుతున్నా జగన్ అండ్ కోలో ఎటువంటి మార్పు రావడం లేదని, రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ రెడ్డి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నాడని విమర్శించారు. సత్తెనపల్లి నియో జకవర్గం రెంటపాళ్లలో సభ నిర్వహించ డానికి అక్కడ ఇరుకు రోడ్ల నేపథ్యంలో పోలీసులు అనుమతి ఇవ్వకున్నా నిబంధ నలు ఉల్లంఘించి సభ నిర్వహించి ఇద్దరు ప్రాణాలు పోవడానికి జగన్ రెడ్డి కారకు డయ్యాడన్నారు. బెట్టింగ్‌లో నష్టపోయి ప్రాణాలు తీసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణ చేయడం ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు.

మెడికల్ కళాశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గురజాల : 2019 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే ఇచ్చిన మాట ప్రకారం గురజాల నియో జకవర్గానికి మెడికల్ కళాశాల, హాస్పిటల్ మంజూరు చేసి దాదాపు వైసీపీ హయాం లోనే 80 నుంచి 90 శాతం పనులు పూర్తి చేస్తే మిగతా పనులు పూర్తిచేసి మెడికల్ కళాశాల హాస్పిటల్ భవనాలను పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి తీసుకొని రావడానికి కూటమి ప్రభుత్వానికి ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందంటూ వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా మెడికల్ కాలేజీ పనులు ఇంకా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా కూటమి నేతలు ప్రవర్తి స్తున్న తీరును ప్రజలంతా గమని స్తూనే ఉన్నారని యెనుముల అన్నారు. గురజాల, మాచర్ల నియోజకవర్గ పరిధిలో ఎవరైనా రోడ్డు ప్రమాదాలకు గురైతే మెరుగైన వైద్యం కోసం సుమారు 100 నుంచి 150 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుం దని ఈలోపు ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి అని దృష్టిలో ఉంచుకొని గురజాల నియోజకవర్గానికి ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు హాస్పిటల్‌ను అందు బాటులోకి తీసుకొని వస్తే ఎంతోమంది ప్రాణాలను మనం కాపాడుకోవచ్చని ఆనాడు మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని కానీ కూటమి నేతలు మాత్రం ప్రజ ఆరోగ్యం తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా గురజాల శాసనసభ్యుడిగా ఉన్న పల్నాడు ప్రాంతవాసి అయిన యరపతినేని శ్రీనివాసరావు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి త్వరితగతిన మెడికల్ కళాశాల, హాస్పిటల్ పనులు వెంటనే పూర్తి చేసే విధంగా చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి హాస్పిటల్ పనులు పూర్తయ్యేలా చేయాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన బీ ఫార్మసి పరీక్షలు



- వర్శిటీలో పరీక్షలను తనిఖీ చేసిన సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు

విశాలాంధ్ర-మంగళగిరి : ఏఎన్‌యు పరిధి లో బి.ఫార్మసీ 4/4 ఏడు, 8వ సెమిస్టర్ల (రెగ్యులర్, సప్లమెంటరీ) పరీక్షలు గురు వారం సజావుగా ప్రారంభమయ్యాయి. పరీ క్షల నిర్వహణకు గుంటూరు జిల్లాలో 16, ప్రకాశం జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 8వ సెమిస్టర్ పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఏడవ సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతున్నాయి. పరీక్షలు పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు విశ్వ విద్యాలయం పీజీ, వృత్తి విద్యా కోర్సుల పరీక్షల సమన్వయకర్త ఆచార్య ఎం. సుబ్బారావు ప్రతి పరీక్షా కేంద్రంలో పరిశీ లకుల నియామకంతో పాటు తనిఖీ బృందా లను నియమించారు. ప్రతి పరీక్షా కేంద్రం లో పరిశీలకుల సమక్షంలో ప్రశ్న పత్రాల పంపిణీతో పాటు పరీక్షల నిర్వహణ ప్రారం భమైంది. విశ్వ విద్యాలయం పీజీ, వృత్తి విద్యా కోర్సుల పరీక్షల సమన్వయకర్త ఆచార్య ఎం.సుబ్బారావు గురువారం విశ్వ విద్యాలయం క్యాం పస్ కళాశాల పరీక్ష కేంద్రంలో పరీక్షలు తీరును తనిఖీ చేశారు.

తీరు మార్చుకోకపోతే ప్రజలే తరిమికొడతారు : చీఫ్ విప్ జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : జగన్ రెడ్డి, వైసీపీ తీరుమారకపోతే ప్రజలే వారిని తరిమికొట్టే రోజులు త్వరలోనే వస్తాయని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారం దక్కించుకోవాలనే చూసే కుట్రలను ఇకనైనా మానుకోవాలని హిత వు పలికారు. రప్పా రప్పా నరుకుళ్లు, తప్పుడు కేసులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు చేసినందునే 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమయ్యారనే విషయాన్ని గమనించాలని స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖలో నిర్వహించ నున్న యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జీడీసీసీబీ పర్సన్ ఇన్ ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ వై.రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కులగణన అంగీకారానికి రాహుల్ గాంధీ గత 3 సంవత్సరాలుగా చేసిన అలుపెరగని పోరాటమే కారణమన్నారు. దేశంలోని అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. మాచర్ల, వెల్దుర్తి, రెంటచింతల, కారంపూడి మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము కోటేశ్వరరావు, గాదె పుల్లారెడ్డి, వంగపాటి నాగరాజు, దొడ్డా శ్రీనివాసరావు, గాలం పెద్ద అంజి పాల్గొన్నారు.

బీసీ బాలికల హాస్టల్‌ను సందర్శించిన క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్తంభాల రాజుగారితోటలోని బీసీ బాలికల హాస్టల్‌ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్య దర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ గురు వారం సందర్శించారు. హాస్టల్లో ప్రతి గదిని, వంట రూమ్‌ని పరిశీ లించారు. విద్యార్థులతో మాట్లాడి, వారి హాస్టల్ నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా..? అని ఆరా తీశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో విద్యార్థులకు పడుకునే బెడ్స్, వాష్ రూమ్స్ లేక విద్యా ర్థులు అవస్థలు పడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుకూ లంగా మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య అందించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదు పాయాలను కల్పించడంతో పాటు మెనూ ప్రకారం విద్యార్థు లకు ఆహారం అందించాలని హాస్టల్ వార్డెన్‌కి క్రాంతికుమార్ తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ కోలా అశోక్, కొల్లూరి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండలంలోని దిగిరిపాడు ప్రభుత్వ బాలికల బ్రహ్మ పాఠ శాలకు రోటరీ క్లబ్ మాచర్ల ఆధ్వర్యంలో సౌండ్ సిస్టంను అందజేసినట్లు క్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి తెలిపారు. కృష్ణకుమారి మాట్లా డుతూ పాఠశాల లోని అనేక సామాజిక, జాతీయ పండుగల ఉత్సవాలు, పాఠశాల వార్షి కోత్సవాలు, మోటివేషన్ వంటి క్లాసుల బోధ నకు ఒక సౌండ్ సిస్టం ఎంతగానో ఉపయో గపడు తుందన్నారు. సౌండ్ సిస్టం విలువ రూ.20 వేలు ఉంటుందన్నారు. అదే రకంగా తర గతి గదుల్లో ఫ్యాన్ల మరమ్మతులకు మరి కొంత నగదును అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారు చేసిన సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మావతి కొనియాడారు.

మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలు

- మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రెంటాల కుమారి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు మహి ళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెంటాల కుమారి ఆందోళన వ్యక్తంచేశారు. మహిళా సమాఖ్య గుంటూరు నగర మహా సభ గుంటూరు నగరంలోని మల్లయ్య లింగంభవన్‌లో రాజవరపు కోటేశ్వరమ్మ అధ్యక్ష తన గురు వారం జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన రెంటాల కుమారి మాట్లాడుతూ మహిళలపై దాడులు, లైంగిక వేధింపులు, హత్యలు వయస్సుతో సంబంధం లేకుండా జరుగు తుండటంపై ఆందోళన వ్యక్తంచేశారు. మహిళల రక్షణ కోసం కఠిన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

నూతన నాయకత్వంఎన్నిక: సమావేశం అనంతరం నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షురాలిగా గొట్టి ముక్కల దుర్గ, ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన లక్ష్మి, 11 మంది కార్యవర్గం, 21 సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన నాయకత్వం మాట్లాడుతూ మహి ళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేం దుకు సమాఖ్య చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలపై దాడులు జరిగిన ప్రతీ సారి ప్రభు త్వం మూగ బోయే ధోరణిని తక్ష ణమే మార్చా లని, బాధితులకు న్యాయం జరి గేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై మహిళలపై జరుగుతున్న ప్రతి అఘాయి త్యానికి తగిన ట్లుగా స్పందించే విధంగా సమాఖ్య కార్యాచరణను రూపొందించుకుంటుంద న్నారు. న్యాయం కోసం మహిళలు వెనక డుగు వేయరాదని స్పష్టంచేశారు. ఈ సభలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీనియర్ నాయకులు నూతల పాటి చిన్న, నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, రావులఅంజిబాబు, చల్లా మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణం మన జీవనాధారం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని లగడ పాడు జేబీ పాఠశాలలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ భూమి పరిరక్షణకై ఒక మొక్క నాటుదాం అనే కార్యక్రమంలో భాగ ంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్య దర్శి జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణం మన జీవనాధారం అని, దాని సంరక్షణ మనందరి బాధ్యత ఇలాం టి ప్రకృతిని కాపాడుకునేందుకు చెట్లను నాటడం నీటిని పొదు పుగా వాడు కోవడం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం పునర్వి నియోగ వస్తువులను ప్రోత్సహించడం వంటి చిన్న చిన్న పనుల ద్వారా మనం పర్యా వరణ సంరక్షణలో గొప్ప మార్పునకు నాంది పలక వచ్చునని, వాతావరణ మార్పులు భూతాపం జల వనరుల కొరత అతివృష్టి వంటి అనేక పర్యావరణ సమస్యలు ఇప్పటికే ప్రపంచాన్ని కలవరపెడుతున్నాయి. ఇలాంటి సమ స్యలు నివారించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని స్వచ్ఛంద సంస్థలు ప్రజల భాగస్వామ్యం ద్వారా ఇంకా ప్రగతిని సాధించవచ్చునని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ కోసం పర్యావరణ అను కూల జీవన శైలిని ప్రతి ఒక్కరు అవలంబించడం సౌర శక్తి వంటి స్వచ్ఛ ఇందన వినియోగము కార్బన్ ఉద్గారాలను తగ్గించడం వంటి చర్యలు అవసరమన్నారు. కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు శ్రీలత, పంచాయితీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల నియామకానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కమ్యూనిటీ ప్రాసెస్, ఎన్‌హెచ్‌ఎం పథకంలో భాగంగా గుంటూరు జిల్లాలో రూరల్, అర్బన్ ప్రాంతాల్లో 37 మంది ఆశా కార్యకర్తల నియామకం కోసం అభ్యర్ధుల నుంచి దరఖాస్తులు కోరడమైందని, ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఖాళీగా ఉన్న సచివాలయంలో అభ్యర్ధులు దర ఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎం హెచ్‌ఓ)డాక్టర్ కొర్ర విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆశా కార్యకర్తల నియామకం గ్రామీణ, పట్టణ ఆరోగ్య పారిశుధ్య పౌష్టికాహార కమిటీ ద్వారా వచ్చిన దరఖాస్తుల నుండి ప్రతిభ కలిగిన మూడు అప్లికేషన్లు జిల్లా ఆఫీసుకు పంపాల న్నారు. వచ్చిన అప్లికేషన్లు జిల్లా హెల్త్ సొసైటీ వారి ద్వారా నియామకాలు చేయడం జరుగుతుందని డిఎం హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి వెల్లడించారు.

మొక్కలకు డ్రోన్లతో వర్మీవాష్

విశాలాంధ్ర-తుళ్లూరు : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రాజ ధాని అమరావతిలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అమరావతి అభి వృద్ధి సంస్థ(ఏడీసీ) మొక్కలకు పోషకాలు అందించే ప్రక్రియకు గురువారం శ్రీకారం చుట్టింది. అమరావతికి ప్రధాన అనుసంధాన రహదారి(సీడ్ యాక్సెస్ రోడ్డు) కు ఇరువైపులా ఉన్న పూల మొక్కలకు అధికారులు డ్రోన్ల ద్వారా వర్మీవాష్ చేస్తున్నారు. ఆర్గానిక్ పోషకాలను మొక్కలకు అందించడానికి ఈ వర్మీవాష్ తోడ్పడుతుంది. ముఖ్యంగా డ్రోన్ల ద్వారా పిచికారీ చేయటం ద్వారా మొక్కపై నుంచి కింది భాగం వరకు పోషకాలు అందించవచ్చు. సుమారు 10 కిలోమీటర్ల మేర వర్మీవాష్‌ను అధికారులు పూర్తిచేశారు. త్వరలో ఎన్-9 రోడ్డుపై కూడా వర్మీవాష్ ప్రారంభిస్తారు. రహదారి మధ్యన, రహదారికి ఇరువైపులా వర్మీవాష్ చేయటం ద్వారా పూలు అందంగా పూయటంతో పాటు అమరావతి రహదార్లు ఆకర్షణీయంగా ఉంటాయని ఏడీసీ అధికారులు చెప్పారు.

అకాడమీల పేరుతో కళాశాలలను నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి : ఏఐఎస్ఎఫ్

కార్పొరేట్ జూనియర్ కళాశాల ఫీజుల దోపిడీ అరికట్టా లని, అకాడమీల పేరుతో కళాశాల నిర్వహి స్తున్న విద్యా సంస్థ లను సీజ్ చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్య ంలో రాష్ట్ర ఇంటర్మీ

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, డియట్ విద్యా డిప్యూటీ కమిషనర్ ఇందిరాని కలిసి గురువారం మెమోరాండం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక కార్పొరేట్ కళాశాలలో అకాడమీల పేరుతో ఇంటర్ బోర్డు గుర్తింపు లేని జూనియర్ కళాశాలలను నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ లక్షల రూపా యలు దోపిడీలు చేస్తున్నారని అన్నారు. ఎంసెట్, నీట్, ఐఐటీ, జేఈఈ మెయిన్స్ పేరుతో లాంగ్ టర్మ్ కోచింగ్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. తక్షణమే కళాశాల లను సీజ్ చేయాలని ఇంటర్మీడి యట్ కమిషనర్‌ను కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఫణీంద్ర, సాయి కుమార్, షాబీర్ బాషా, రాష్ట్ర సమితి సభ్యులు రంగస్వామి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కార్తీక్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక కళాకారుడు లక్ష్మారెడ్డి మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని అబ్బరాజుపాలెం గ్రామానికి చెందిన పౌరాణిక నాటక రంగం నటులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నాయ కులు చిర్రా లక్ష్మారెడ్డి(80) అనారోగ్యముతో శు క్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ, మునుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్యహరిచంద్ర బాలనాగమ్మ శ్రీరామాంజనేయ యుద్ధం అనేక పౌరాణిక నాటకాలు ఆడుతూ ప్రజానాట్యమండలి కార్యక్రమాలలో పాల్గొనేవారని గుర్తుచేశారు. లక్ష్మారెడ్డి మృతి చెందటం ప్రజానాట్యమండలికి తీరని లోటని వారన్నారు. సత్యనారాయణ రెడ్డి, ఈ.శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి సీతారెడ్డి, గురువారెడ్డి, ప్రముఖ న్యాయవాది లీల స్వామి రెడ్డి తదితరులు లక్ష్మారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రోడ్డు ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ : కమిషనర్

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణంలో గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి పర్యటించారు. ప్రధాన రహదారి జీబీసీ రోడ్డు మార్జిన్‌లో ఆక్రమణలు, కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్ ఎదురు ఉన్న రోడ్డు మార్జిన్ ఆక్రమణలను తొలగించాలని వ్యాపారులను హెచ్చరించారు. విస్తరణ అభివృద్ధిలో భాగంగా జీబీసీ రోడ్డు విస్తరణ చేసినట్లు కమిషనర్ తెలిపారు. కేటాయించిన స్థలాల్లోనే చిరు వ్యాపారులు ఉండాలని, రోడ్డును ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో రోడ్డు మార్జిన్ లు ఆక్రమణలకు గురయ్యాయని పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాటిని తొలగిస్తామని వ్యాపారులు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా వ్యాపారులు సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెలాఖరికి అందుబాటులోకి వరి విత్తనాలు : ఏఓ

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలం నండూరు పెద్దపాలెం, గ్రామ రైతు సేవ కేంద్రాలలో గురువారం వ్యవసాయ 4, శాఖ వారి పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరావు పాల్గొని రైతులకు ప్రస్తుతం ప్రభుత్వంవిడుదల చేయనున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతులు త్వరితగతిన ఈకేవైసీ నమోదు చేయించు కోవాలని సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి విత్తనాలు ఈ నెలాఖరు లోగా ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంటాయని, బిపిటి-5204, ఎంటీయు 1224 రకం విత్తనాలు కేజీ 5/ రాయితీ పై పంపిణీ చేస్తామన్నారు. కౌలు రైతులు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భూ యజమాని పాస్ పుస్తకం నకలు, ఫోన్ నెంబర్ కౌలు చేయు రైతు యొక్క ఆధార్ కార్డు ఫోటో ఫోన్ నెంబర్‌తో వీఆర్వోను సంప్రదించి సీసీఆర్సీ (పంట సాగు హక్కు ధృవీకరణ పత్రిం) పొందాలని రైతులను కోరారు. అలాగే 100 శాతం సబ్సిడీ మీద జింక్ స్ప్రే చేసుకోవడానికి ప్రభుత్వం వారు సప్లై చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఐ.శ్రీకాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.లక్ష్మీ తులసి, బి.ప్రీతి, ఎస్.సురేష్ బాబు, రైతులు పాల్గొన్నారు.

కాలిఫోర్నియా బాదంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వేడుక చేసుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవం.. శారీరక, మానసిక , ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడంలో యోగా యొక్క సమగ్ర ప్రయోజనాలను వేడుక జరుపుకుంటుంది. యోగా సాధన అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుండగా, సరైన ఫలితాల కోసం సమతుల్య ఆహారం తీసుకోవటం కూడా అంతే అవసరం. బాదం అనుకూలమైన, పోషకమైన ఎంపికగా నిలుస్తుంది. గింజలలో రాజు అయిన బాదంలో 15 ముఖ్యమైన పోషకాలు వున్నాయి. డాక్టర్ మార్క్ కెర్న్ ఇటీవల ప్రచురించిన అధ్యయనం ప్రకారం, క్రమం తప్పకుండా బాదం తినడం, వ్యాయామం తర్వాత వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. డాక్టర్ ఆలివర్ విటార్డ్ చేసిన మరో అధ్యయనం బాదంను వ్యాయామం చేయడానికి ముందు ప్రభావవంతమైన చిరుతిండిగా వెల్లడించింది. బాదంను రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం, రక్తంలో చక్కెర నియంత్రణకు మద్దతు ఇవ్వడం, ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందడం, ప్రభావవంతమైన బరువు నిర్వహణలో సహాయపడటం వంటి వివిధ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

అమేజాన్ ఫ్రెష్ లో కూర్చిన మిల్లెట్ స్టోర్ తో ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుసరించండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): చిరు ధాన్యాలు బ్రేక్ ఫాస్ట్ బౌల్స్ నుండి డిన్నర్ వరకు భారతదేశపు కిచెన్ లో రోజూ తినే ఆహారాన్ని పునర్నిర్వచిస్తున్నాయి. సూపర్ ఫుడ్స్, ధాన్యాలలో ప్రోటీన్, ఫైబర్, సహజమైన ప్రీబయోటిక్స్ పుష్కలంగా ఉండటంతో, అవి ఆరోగ్యకరమైన జీవితాన్ని మద్దతు చేస్తున్నాయి, జీర్ణశక్తికి సహాయపడతాయి, చాలాసేపు కడుపు నిండుగా ఉండటంలో సహాయపడతాయి అధిక బరువు తగ్గాలని కోరుకునే వారికి ఉత్తమమైన ఎంపికగా నిలిచాయి. మీరు నిత్యం వినియోగించడానికి అనుకూలంగా ఉండే అమేజాన్ ఫ్రెష్ వారి ప్రత్యేకమైన మిల్లెట్ స్టోర్ ఫ్రంట్ తో శుభ్రమైన, గ్లూటెన్ రహితమైన, మైదా లేని ఆప్షన్స్ ను అన్వేషించడం ఎంతో సులభం. ఇంకా ఇవి మీకు విసుగు కలిగించవు - మీరు మీ రోజును అధిక ప్రోటీను గల బనానా పాన్ కేక్ మిక్స్ తో ప్రారంభించినా, వేగంగా తయారయ్యే నూడుల్ లంచ్ ని నిర్ణయించినా లేదా వరి అన్నంకి ప్రత్యామ్నాయాలుగా పాలిష్ చేయని ఫాక్స్ టెయిల్ బార్న్ యార్డ్ చిరు ధాన్యాలకు మారినా, స్టోర్ సులభంగా వండబడే మిక్స్ లు, సహజమైన పిండ్లు, ఫైబర్ సమృద్ధిగా గల ధాన్యాల విస్తృత శ్రేణిని స్లాటెడ్ డెలివరీతో మరియు గొప్ప విలువతో శుభ్రమైన ఆహారం సులభంగా, అందుబాటులో ఉండేలా చేసే గొప్ప విలువతో నిస్తేజం కాని దేనినైనా అందిస్తోంది.

జూన్ 21 నుండి అమేజాన్ పై ప్రపంచ సంగీత దినోత్సవం డీల్స్ అందుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ ప్రపంచ సంగీత దినోత్సవం నాడు, అమేజాన్ పై వినియోగదారు ఎలక్ట్రానిక్స్ లో అగ్ర డీల్స్ తో మీరు వినే అనుభవాన్ని పెంచుకోండి. ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ బోట్, జెబిఎల్, నాయిస్ ఇంకా ఎన్నో వాటి నుండి హెడ్ ఫోన్స్, స్పీకర్లు, సౌండ్ బార్స్ మ్యూజికల్ వాయిద్యాలు సహా విస్తృత శ్రేణి ఉత్పత్తుల పై కస్టమర్లు 75 శాతం వరకు ఉత్పత్తులను పొందవచ్చు. ఇంకా, కస్టమర్లు రూ.1,250ల (నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి)గరిష్ట ఆదాలతో ఎస్ బి ఐ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీల పై 10 శాతం వరకు తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు. ఈ డీల్స్ నుండి అత్యధిక ప్రయోజనాలు సందర్శించండి.

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు చేసుకునే విధంగా యోగాంధ్ర 2025

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కలెక్టర్ ఛాంబర్ నుండి గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ కలిసి జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. యోగాంధ్ర, స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర, తల్లికి వందనం కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు చేసుకునే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లందరికి ఆదేశించారని అన్నారు.

యోగాతో ఆరోగ్యవంతులుగా ఉండండి

విశాలాంధ్ర-మోపిదేవి: రోజు యోగా సాధన చేసి జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవమును రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమములు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం మోపిదేవి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాంజీ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు, వివిధ శాఖల అధికారులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులు, ప్రజలతోపాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రత్యేక వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి నమస్కార ముద్ర ప్రార్థన గీతంతో ప్రారంభించి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు సౌకర్యంగా ఆసనాలు వేసేందుకు వీలుగా మైదానంలో పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, తాగునీరు అందించారు. ముఖ్యమైన ఔషధాలతో ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనను చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో జీవితకాలం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని, క్రమం తప్పకుండా సాధన చేయాలని విద్యార్థులకు ఉద్బోధించారు. నిత్యం యోగ చేయడం ద్వారా దేహం రబ్బరు మాదిరి వొంగే గుణం కలిగి ఉంటుందని తద్వారా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్నారు. ఇతర శారీరక వ్యాయామాలు చేసినప్పుడు కేవలం శరీరం మాత్రమే ప్రయోజనం పొందుతుందని, కానీ యోగ సాధనతో శరీరం మనసు రెండూ ఏకమై బహుళ ప్రయోజనాలు పొందుతామన్నారు. ఆరోగ్యం కోసం చేసే ఖర్చుల బాధ కూడా తప్పుతుందని, తద్వారా డబ్బును ఆదా చేసిన వారవుతారన్నారు. గత సంవత్సరం జూన్ 21 వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి మచిలీపట్నంలో యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానన్నారు. కార్యక్రమంలో బందరు ఆర్డీఓ కే.స్వాతి, అవనిగడ్డ సబ్ డివిజన్ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి.రామలక్ష్మణరావు, మెప్మా పీడీ సాయిబాబు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసి మెడబలిమి మల్లికార్జునరావు, సర్పంచ్ సందిగం మేరీరాణి, ఎంపీడీవో జంగం స్వర్ణ భారతి, తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య, ఆయుష్ శాఖ అధికారులు డాక్టర్ జావేద్ ఖాన్, వాహిని, యోగ గురువులు మద్దాల చింతయ్య, నాగరాజు, శేష ప్రసన్న, విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ ఇండియా నెట్‌వర్క్ మెరుగుపరుచుకునేందుకు రూ.2000 కోట్లకు పైగా పెట్టుబడి

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అత్యంత సురక్షితమైన, వేగవంతమైన, అత్యంత విశ్వసనీయ కార్యకలాపాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని, నిర్వహించడానికి తన నిబద్ధతలో భాగంగా, అమెజాన్ 2025లో రూ.2000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనుంది. ఈ పెట్టుబడి కార్యకలాపాల మౌలిక సదుపాయాలను విస్తరించడానికి, అప్‌గ్రేడ్ చేయడానికి, భాగస్వాముల భద్రత, సంక్షేమ కార్యక్రమాలను మెరుగుపరచడానికి, తన ఫుల్‌ఫిల్‌మెంట్ నెట్‌వర్క్‌కు కొత్త సాధనాలు, సాంకేతికతను అభివృద్ధి చేసుకునేందుకు వినియోగించనున్నారు. ఈ కొత్త పెట్టుబడి భారతదేశం వ్యాప్తంగా సేవలందించదగిన అన్ని పిన్-కోడ్‌లకు కంపెనీ తన ఉత్పత్తులను అందించడానికి సహాయపడే ఓపీఎస్ నెట్‌వర్క్‌ను సృష్టించడంలో అమెజాన్ పెట్టుబడులపై ఆధారపడి ఉంటుంది.

జాతీయ రెజ్లింగ్ పోటీలకు కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ నెల 20 నుంచి 23 వరకు నాగపూర్ లో జరిగే అండర్ - 15 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టుకు బి.కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల రాజమండ్రి లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో కుమార్ 41 కెజీల విభాగం లో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల హిందూ హై స్కూల్ కమిటీ అధ్యక్షులు టి శేషయ్య, కరెస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య, కోశాధికారి జి బాబా విజయ్ కుమార్, కార్యదర్శి కె ఎల్ వి మోహనరావు, పాఠశాల పి ఇ టి ఎం.వి. సత్య ప్రసాద్ అభినందించారు.

భారతదేశ భవిష్యత్ ఆశాజ్యోతి రాహుల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ భవిష్యత్ ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని విజయవాడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు అన్నారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన యువ నేత రాహుల్ గాంధీ అని చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రాహుల్ గాంధీ ప్రధాని కావటం ఖాయం అన్నారు. లోక్ సభ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ యువ కెరటం రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఆంధ్ర రత్న భవన్లో నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కోసి అందరికీ మిఠాయిలు పంచారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అన్నారు. దేశాభివృద్ధికి సరైన దిశ నిర్దేశం చేయగల నాయకుడు రాహుల్ గాంధీ అని త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ప్రధానిగా చేసే అవకాశం వచ్చినా తృణప్రాయంగా పదవిని వదులుకొని దేశం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారు అన్నారు. ఇటువంటి తరుణంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికలలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసి రాహుల్ గాంధీ ప్రధాని కావటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం నిశ్చయమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు గురునాథం, పిసిసి నాయకులు మీసాల రాజేశ్వరరావు, ఎస్.కె అన్సారి, కుర్షిదా, హనుమంతరావు, మండే పూడి సునీత , తమ్మిన పూర్ణిమ, గణేష్, గద్దం శ్రీనివాసరావు, సుభాష్, కందెల వరప్రసాద్ , వేముల శ్రీనివాస్ , రమణ, రాజనాల గోపికృష్ణ , మామిడాల రమణ, గుణదల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.